పోలీసు కుటుంబాలకు అండగా చేయూత పథకం

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేట టౌన్, ఆగస్టు 30 : పోలీస్ శాఖలో సిబ్బంది కోసం అమలు చేస్తున్న చేయూత పథకం వారి కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లా పోలీస్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి అనారోగ్యంతో అకాల మృతి చెందగా పోలీసు సంక్షేమంలో భాగంగా బాధిత కుటుంబ సభ్యులకు రూ. 2లక్షల చెక్కును చేయూత పథకం ద్వారా జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ చేయూత పథకానికి ప్రతి నెలా విరాళాలు అందిస్తున్న జిల్లా సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు రాంచందర్‌గౌడ్, ఏఓ మంజుభార్గవి, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్ఎస్ఐ సాయిరాం పాల్గొన్నారు.

దూర్యవిద్య ద్వారా ఉన్నత లక్ష్యాలు చేరుకోవడం సులభం

- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జేడీ ధర్మానాయక్

కోదాడలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను పరిశీలిస్తున్న యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్

కోదాడ/హుజూర్‌నగర్, ఆగస్టు 30 : దూర్యవిద్య ద్వారా ఉన్నత లక్ష్యాలు చేరుకోవడం సులభతరమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీ జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ అన్నారు. కోదాడలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను, అలాగే హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో చదువుకు దూరమైన గృహిణులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారులు దూరవిద్య ద్వారా ఉన్నత విద్యా లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎన్ఏఏసీఏ గ్రేడ్ సాధించిందని, అతి తక్కువ ఫీజుతో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం యూనివర్సిటీ కల్పిస్తుందని అన్నారు. ఇందులో అడ్మిషన్లు పెంచేందుకు కోఆర్డినేటర్లు, కౌన్సిలర్లు కృషిచేయాలని కోరారు. కోదాడకు త్వరలో రీజినల్ స్టడీ సెంటర్‌ను మంజూరు చేస్తామని తెలిపారు. ఆయన వెంట యూనివర్సిటీ రిజిస్ట్రార్ సుధారాణి, కళాశాల ప్రిన్సిపాళ్లు చందా అప్పారావు, బి.శ్రీనివాస్, ఇ.సునీత, .బాలరాజు, సైదానాయక్ , కౌన్సిలర్స్ రా మారావు, ప్రియాంక, నగేశ్, నాగార్జున, శ్రీనివాస్‌రావు, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్లు జి. సైదులు, జాక్తో సురేశ్, అధ్యాపకులు, నిర్మల కుమారి, ఎస్ఎం రఫీ, టి. రాజు, కె. సైదు లు, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధితో పేదలకు మేలు

హుజూర్‌నగర్‌లో చెక్కులు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనారవి

హుజూర్‌నగర్, ఆగస్టు 30 : సీఎం సహాయనిధితో పేదలకు మేలు జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనారవి అన్నారు. పట్టణంలోని 25వ వార్డులో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువత భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దు

- సీఐ వాడపల్లి నర్సింహారావు

పెన్‌పహాడ్, ఆగస్టు 30(సూర్యాపేట) : మద్యం మత్తులో బంగారు జీవితాన్ని పాడు చేసుకోవద్దని భక్తళాపురం గ్రామానికి చెందిన కొత్తూరు సీఐ వాడపల్లి నర్సింహారావు యువతకు సూచించారు. పెన్‌పహాడ్ మండలం భక్తళాపురం గ్రామంలో చైతన్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మద్యపానం యువతపై ప్రభావం అనే అంశంపై ఏర్పాటు చేసిన చర్చాగోష్టిలో ఆయన మాట్లాడారు. దేశంలో అత్యధిక సైబర్ నేరాలు తెలంగాణలో జరుగుతున్నాయని, మద్యం మత్తులో యువత బెట్టింగ్ వంటి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణకు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, బెంగాల్ నుంచి యువకులు ఉపాధి కోసం వచ్చి కష్టపడి సంపాదించుకుంటుంటే మన యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తల్లిదండ్రులకు భారంగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలతో బెయిల్ వచ్చే పరిస్థితి లేదని, యువత తప్పుడు పద్ధతులు మానుకొని ఒక రంగాన్ని ఎంచుకొని కుటుంబానికి ఆసరాగా ఉండాలని సూచించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి మద్యం వద్దు.. చదువే ముద్దు, చెడు వ్యసనాలు కుటుంబాలకు భారాలు.. ఆత్మహత్యలు వద్దు కుటుంబాలను బజారు పాలుచేయొద్దని నినాదాలతో ప్రతిజ్ఞ చేశారు. చైతన్య వేదిక కన్వీనర్ నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ పూర్వ కార్యదర్శి రమేశ్‌చంద్ర, మాజీ ఎంపీటీసీ చింతం వెంకటేశ్వర్లు, సభ్యులు జుట్టుకొండ గణేశ్, బుస్సా రామయ్య, నెమ్మాది అడివయ్య, బుస్సా వీరయ్య, రాజేందర్, బాదె వీరేశ్, మురళి, మచ్చ సైదులు, జ్యోతిబస్, సతీశ్, పీఎస్ఎం యాతాకుల ప్రవీణ్, సిరపంగి సోమన్న, వీరబాబు, యాకూబ్ పాల్గొన్నారు.

'పాలకవీడులో గిరిజన సంక్షేమ పాఠశాల ఏర్పాటు చేయాలి'

గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి అడోత్ శరత్‌కు సిఫారసు లేఖను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోతీలాల్ నాయక్

పాలకవీడు, ఆగస్టు 30 : పాలకవీడులో గిరిజన సంక్షేమ పాఠశాల ఏర్పాటు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సిఫారసు చేసిన లేఖను రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి అడోత్ శరత్‌కు హైదరాబాద్‌లో శుక్రవారం అందజేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాలోతు మోతీలాల్‌నాయక్ తెలిపారు. మండలంలో గిరిజన జనాభా అధికంగా ఉన్నందున ఈ ప్రాంతంలో గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని మంత్రి ఉత్తమ్‌ను కోరగా సంబంధిత శాఖను అభ్యర్థిస్తూ ఆయన సిఫారసు లేఖను అందజేశారని చెప్పారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి త్వరలో పాఠశాల మంజూరుకు యత్నిస్తామని కార్యదర్శి అడోత్ శరత్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ... శ్రీశైలం హైవే HMDA, DTCP ప్లాట్లు కలవు. ఇప్పుడు మాత్రమే తక్కువ ధరలో మహేశ్వరం, ముచ్చర్ల... మరో న్యూయార్క్. Cont: 8008091512.
NT-332640

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

టాడీ కార్పొరేషన్‌ను బలోపేతం చేయాలి

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ

సమావేశంలో మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ

బొడ్రాయిబజార్, ఆగస్టు 30 : కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన టాడీ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ అన్నారు. టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన డబ్బులతో హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో నీరా కేఫ్ నిర్మించారని, ఇది రాష్ట్ర గీత కార్మికుల ఆస్తి అని, కానీ అది టూరిజం శాఖ ఆధీనంలో ఉండడం ఏమిటని ప్రశ్నించారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి తెచ్చిన నీరా యంత్రాలు, కట్టిన భవనం నిరుపయోగంగా ఉందని, దీన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. ప్రతి జిల్లాలో నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు పెట్టి యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకటనర్సయ్య, గౌని వెంకన్న, గాలి అంజయ్య, ఎస్.రమేశ్, గోపి, బండకింది అరుణ్, గాలి అంజయ్య, బోడపట్ల సుదర్శన్, కొండ వెంకన్న, రాగి కృష్ణయ్య, యమగాని వెంకన్న, , గునగంటి మోహన్, వీరస్వామి, లచ్చన్న, అబ్బగాని భిక్షం, తుమ్మల సైదయ్య, గునగంటి కృష్ణ పాల్గొన్నారు.

పోయిన నగదు అప్పగింత

నగదు అందజేస్తున్న చల్లా లక్ష్మీకాంత్

బొడ్రాయిబజార్, ఆగస్టు 30 : సూర్యాపేట జిల్లా కేంద్రంలో వి.రాజేశ్ అనే వ్యక్తి బ్యాంకు ఓచర్ రాసుకొని రూ. 35వేల నగదు జమ చేసేందుకు బ్యాంకుకు వెళ్తుండగా మార్గమధ్యంలో డబ్బును పోగొట్టుకున్నాడు. జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మీకాంత్ తన గుమస్తాతో కలిసి నల్లాలబావి రోడ్డులోని తన కార్యాలయానికి వెళ్తుండగా నగదు దొరికింది. నగదుతోపాటు బ్యాంకు ఓచర్ దొరకగా దానిపై ఉన్న ఫోన్ నంబర్ ఆధారంగా సంబంధిత వ్యక్తి రాజేశ్‌కు తెలిపారు. తనకు దొరికిన నగదును చల్లా లక్ష్మీకాంత్ రాజేశ్‌కు అందించారు. మానవత్వంతో నగదు అందించిన లక్ష్మీకాంత్‌ను పలువురు వ్యాపారులు, ప్రముఖులు అభినందించారు.

108లో ప్రసవం

108లో బిడ్డకు జన్మనిచ్చిన మమత

నేరేడుచర్ల,(గరిడేపల్లి) ఆగస్టు 30 : పురటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళను శుక్రవారం 108లో ఆసుపత్రికి తరలిస్తుండగా బిడ్డకు జన్మనిచ్చింది. గరిడేపల్లి మండలంలోని కుతుబ్‌షాపురం గ్రామానికి చెందిన మమత చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన దశరథను వివాహం చేసుకుంది. తొలిసూరు కాన్పు కావడంతో కొద్ది రోజులుగా తల్లి గారి ఇంటి వద్ద ఉంటుంది. శుక్రవారం ఉదయం పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108కి ఫోన్ చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది మమతను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోని దురాజ్‌పల్లి వద్ద నొప్పులు ఎక్కువయ్యాయి. వైద్యుల సూచనల మేరకు ఈఎంటీ నాగేశ్వర్‌రావు, పైలట్ రషీద్ డెలివరీ చేశారు. వెంటనే తల్లి, బిడ్డను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఇరువురు క్షేమంగా ఉన్నారు. ఆపదలో ఆదుకొని చాకచక్యంగా వ్యవహరించి పురుడు పోసిన 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను

మఠంపల్లి, ఆగస్టు 30 : గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. మఠంపల్లి మండలంలోని పెదవీడు గ్రామంలో మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలీ చాలని జీతాలతో పారిశుద్ధ్య కార్మికులకు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినా వేతనాలు పెంచకపోగా పెండింగ్ వేతనాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు షేక్ రన్‌మియా, సంఘం అధ్యక్షుడు భూక్యా సైదానాయక్, మామిడి అంజయ్య, గురవారెడ్డి, దేవానందం, ఇంటి రవి, సంతోష్, నాగలక్ష్మి, కోటేశ్వర్‌రావు, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మోతె మండల కార్యవర్గం

వెంకట్‌రెడ్డి,

కిరణ్‌కుమార్

మోతె, ఆగస్టు 30 : పీఆర్‌టీయూ మోతె మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఊట్కూరి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం.కిరణ్‌కుమార్, అసోసిమెంట్ అధ్యక్షుడిగా కట్ట కృష్ణయ్య, కార్యదర్శిగా డి.రమేశ్, మహిళా ఉపాధ్యక్షులుగా మర్కాల మంజుల, మహిళా కార్యదర్శిగా ఎస్. శ్రీదేవిని జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

తిరుమలగిరిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

తిరుమలగిరి, ఆగస్టు 30 : ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం సుధాకర్ యువసేన నాయకులు బొడ్డు రమేష్ ఆధ్వర్యంలో తిరుమలగిరి దవాఖానలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పొరెళ్ల విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి

నేరేడుచర్ల : సోమారంలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి

నేరేడుచర్ల, ఆగస్టు 30 : ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి అన్నారు. మండలంలోని సోమారం గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట గ్రామ ప్రత్యేకాధికారి మౌనిక, కార్యదర్శి రమేశ్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

నూతనకల్ : మాచనపల్లిలో ట్యాంకుల్లో నీటిని పరిశీలిస్తున్న ఆరోగ్య సిబ్బంది

నూతనకల్ : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీహెచ్ఓ చరణ్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని మాచనపల్లిలో శుక్రవారం పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ కాటు వల్ల డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా లాంటి వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్ వెంకన్న, ఆశ కార్యకర్తలు సుజాత, లింగమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కోదాడ : సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని కోదాడ 18వ వార్డు కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావు అన్నారు. శుక్రవారం వార్డులో మున్సిపల్ సిబ్బందితో కలిసి చెత్తచెదారం తొలగించి దోమల వ్యాప్తి నివారణ చర్యలు చేపట్టారు. వార్డు నాయకుడు మల్లు జగన్నాథరెడ్డి, వార్డు ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : సీపీఐ

పాలకవీడు, ఆగస్టు 30 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఐ జిల్లా నాయకుడు ధనుంజయ నాయుడు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు ఎప్పుడు అమలు చేస్తారో నిర్దిష్ట కాలపరిమితి ప్రజలకు చెప్పాలని, రేషన్ కార్డులు అందజేయాలని కోరారు. ఆంక్షలు విధించకుండా రైతులకు రుణమాఫీ చేయాలని అన్నారు ఈ సమావేశంలో సీపీఐనాయకులు చిలకరాజు శ్రీను, లక్ష్మి పాల్గొన్నారు.

1న సైనిక్ అకాడమీ మెగా టాలెంట్ టెస్ట్

బొడ్రాయిబజార్, ఆగస్టు 30 : సైనిక్ స్కూల్‌లో తమ పిల్లలను చదివించాలనుకునే తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సాయి వైష్ణవి సైనిక్ అకాడమీని ప్రారంభిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ గొట్టిపర్తి శ్రీకాంత్, అకాడమిక్ డైరెక్టర్ జి.కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సైనిక్ అకాడమీలో ప్రవేశం పొందడానికి సెప్టెంబర్ 1న 5,6,7,8 తరగతుల విద్యార్థులకు మెగా టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 5,6 తరగతులకు సెప్టెంబర్ 1న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7,8 తరగతులకు మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ప్రతి తరగతి నుంచి మొదటి బహుమతి రూ. 5,116, ద్వితీయ రూ.3,116, తృతీయ రూ.2,116 అందజేస్తామని చెప్పారు. మెగా టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులు ఈ నెల 31వరకు పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 9951231639, 9951433666 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

పద్మశాలీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

బొడ్రాయిబజార్, ఆగస్టు 30 : పద్మశాలీ సేవా సమాజ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అందించే ప్రతిభా పురస్కారాలకు సూర్యాపేట జిల్లాలోని పద్మశాలీ విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ట్రస్టు అధ్యక్షుడు పెండెం చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్ రెండో సంవత్సరంలో మెరిట్ మార్కులు సాధించిన 20మందికి ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 6వ తరగతి నుంచి ఇంటర్ రెండో సంవత్సరం వరకు చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, క్లాత్ బ్యాగులను పద్మశాలీ ప్రముఖుల చేతుల మీదుగా సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో అందజేయనున్నట్లు తెలిపారు. పేర్లను నమోదు చేసుకునేందుకు 9393510919, 7893661102 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

రుణమాఫీపై సర్వే

తిరుమలగిరి, ఆగస్టు : రేషన్ కార్డు లేని కారణంగా రుణమాఫీ కాని వారి వివరాలను శుక్రవారం అధికారులు మండల పరిధిలోని నందాపురం గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా కుటుంబాల మ్యాపింగ్ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ గ్రూప్ కానటువంటి రైతు కుటుంబాల వివరాలు బ్యాంకుల వారీగా ఏపీజీవీబీలో 175 మంది, ఎస్‌బీఐలో 114, ఇండియన్ బ్యాంకులో 42,యూనియన్ బ్యాంకులో 65, డీసీసీబీలో 289 మంది రైతులు ఉన్నారని తెలిపారు.

ఇంటింటికీ జ్వర సర్వే

నేరేడుచర్ల, ఆగస్టు 30 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి జర్వ సర్వే నిర్వహించారు. మున్సిపాలిటీలోని 11వ వార్డులో శుక్రవారం వార్డు ఆఫీసర్ పెండెం పాపయ్య, ఆశ వర్కర్ ఎడవల్లి మంజుల ఇంటింటా తిరుగుతూ వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎవరికైనా జ్వరం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.

తిరుమలగిరిలో ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ పరిశీలన

తిరుమలగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి భానునాయక్

తిరుమలగిరి, ఆగస్టు 30 : తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి భానునాయక్ పరిశీలించారు. ఇప్పటివరకు 25 అడ్మిషన్లు పూర్తయ్యాయని, సెప్టెంబర్ 7 వరకు చివరి అవకాశం ఉన్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బైపీసీ, ఎంపీసీ, హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులకు అవకాశం ఉందని తెలిపారు. ఆయన వెంట కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజ మనోహరరావు, ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాసులు, నరేశ్, లింగయ్య, యాదగిరి పాల్గొన్నారు.

పశువుల కృత్రిమ గర్భ ధారణను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ రూరల్, ఆగస్టు 30 : కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలలో కృతిమ గర్భధారణ ద్వారా ఆడదూడల పుట్టుకకు సబ్సిడీపై వీరనాళికలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ పి. పెంటయ్య అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన బచ్చుకూరి వెంకటేశ్వర్లు బర్రెకు కృతిమ గర్భధారణ కోసం సెక్స్ సార్టెడ్ సెమెన్ ఉపయోగించినట్లు ఆయన తెలిపారు. ఒక మోతాదు వీరనాళిక రూ.1,000 కాగా 75 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోను రైతులు రూ.250 చెల్లించాల్సి ఉంటుదని చెప్పారు. ఒక పశువుకు రెండు ఎదల్లో రెండు మోతాదుల వీర్యం ఇచ్చినా సూడి నిలబడక పోతే రైతు చెల్లించిన రూ.500 తిరిగి రైతుకు చెల్లిస్తామని తెలిపారు. ఒక వేళ సూడి నిలిచి మగదూడ పుట్టినట్లయితే రైతుకు రూ.250 చెల్లిస్తామన్నారు.

శాకాంబరీ దేవిగా దుర్గామాత

నేరేడుచర్ల : శాకాంబరీ దేవి అలంకరణలో దుర్గామాత

నేరేడుచర్ల, ఆగస్టు 30 : నేరేడుచర్ల పట్టణం విజయదుర్గా ఆలయంలోని అమ్మవారు శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ పూజారి శ్రీనివాస శాస్త్రి అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో దుర్గామాతను అలంకరించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

పిల్లలమర్రి శివాలయాల్లో కుంకుమ పూజలు

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట పట్టణ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. సరస్వతి అమ్మవారికి అభిషేకం చేసి నూతన వస్త్రాలంకరణ, శ్రీ చక్ర దేవతకు కుంకుమ పూజలు చేశారు. అనంతరం విశేష అలంకరణలో అమ్మవారి దివ్య దర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయాల వంశపారంపర్య ప్రధాన అర్చకుడు మునగలేటి సంతోష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో..

బొడ్రాయిబజార్ : శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోషిమాత, వాసవి కన్యకాపరమేశ్వరి మాత ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల అర్చకులు అన్నవజ్జుల కృష్ణమూర్తి, ఇరువంటి శివరామకృష్ణ అమ్మవార్లకు విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొని కుంకుమార్చన, లలిత పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో వాసవి దేవాలయ కమిటీ అధ్యక్షులు శింగిరికొండ సురేందర్, ప్రధాన కార్యదర్శి ఈగా వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ, ఈగ రామయ్య, తల్లాడ సోమయ్య, చిలుకల స్వాతి శ్రీనివాస్, సంతోషిమాత ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామ్మూర్తి, సహాయ అర్చకులు, మేనేజర్ బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

సూర్యాపేట వాసవిమాత ఆలయంలో వరలక్ష్మి వ్రతాలు ఆచరిస్తున్న మహిళలు

క్రీడలతో మానసికోల్లాసం

- పాఠశాలల్లో ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం

మేళ్లచెర్వు : క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ సైదానాయక్

నేరేడుచర్ల, ఆగస్టు 30 : క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ భావం పెంపొందుతుందని ఎంఈఓ చత్రునాయక్, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో గల గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న నేరేడుచర్ల, పాలకవీడు మండలాల అండర్ 14 , 17 ఎస్జీఎఫ్ క్రీడలను శుక్రవారం ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, నేరేడుచర్ల, పెంచికల్ దిన్నె, పాలకవీడు, జాన్‌పహాడ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్. శ్రీనివాస్, కాటయ్య, లింగయ్య, మర్యానంద స్కూల్ కరస్పాండెంట్ లూకాస్, ఎస్జీఎఫ్ మండల కార్యదర్శి పిడి యాదగిరి, ఏసుపాదం, శ్రీనివాస్, భాస్కర్, కవిత పాల్గొన్నారు.

మేళ్లచెర్వులో..

మేళ్లచెర్వు : మేళ్లచెర్వు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ క్రీడాపోటీలను శుక్రవారం ఎంఈఓ సైదానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అండర్-14, అండర్-17 బాలికల విభాగంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారిని నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేశారు. శనివారం బాలుర విభాగంలో పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్‌రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు నారపరెడ్డి, నియోజకవర్గ ఎస్జీఎఫ్ సెక్రటరీ రవి, జిల్లా కోశాధికారి విశ్వజ్ఞాచారి, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ చత్రునాయక్

పెన్‌పహాడ్‌లో

సూర్యాపేట, (పెన్‌పహాడ్) : పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 30, 31 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మండల స్థాయి క్రీడలను శుక్రవారం పెన్‌పహాడ్ ఎస్ఐ రవీందర్ ప్రారంభించారు. మండల విద్యాధికారి నకిరేకంటి రవి, నోడల్ అధికారి వస్రాం నాయక్, కోకన్వీనర్లు మల్లారెడ్డి, ప్రభాకర్, పీడీ రవికుమార్, సునీత, ప్రమీల, వివిధ కమిటీల బాధ్యులు రఫీయా, రాములు, వెంకటేశ్వర్లు, భిక్షం, మహబూబ్‌అలీ, పవిత్ర, పద్మ, రాజ్యలక్ష్మి, విజయకుమారి, నాగమణి, శ్రీధర్, హనుమంతు, ఆనందభాస్కర్, మనోహర్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ రవీందర్

మఠంపల్లిలో..

మఠంపల్లి : మండలంలోని గురుకుల పాఠశాల, కళాశాలలో మఠంపల్లి మండల స్థాయి క్రీడలను ప్రిన్సిపాల్ వి.మంజుల శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండర్ -14, 17 బాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల టోర్నమెంట్ కం సెలక్షన్ నిర్వహించినట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు సెప్టెంబర్ 15న నియోజకవర్గ స్థాయి క్రీడల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వాణి, ఎం.శేషిరెడ్డి, షేక్ మౌలానా, రిటైర్డ్ పీఈటీ బాల్‌రెడ్డి, ఎస్జీఎఫ్ మండల సెక్రటరీ ఎస్.వెంకటేశ్వర్‌రావు, పీడీలు ఉపేందర్ రెడ్డి, సునీత, నరేశ్, శివ నాగరాజు, జయ, వీరస్వామి, ఉషారాణి పాల్గొన్నారు.

3, 4న మండల స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

తిరుమలగిరి, ఆగస్టు 30 : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడల కోసం శుక్రవారం క్రీడా ప్రాంగణాన్ని ఎంఈఓ శాంతయ్య, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దామర శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 3న బాలికలకు, 4న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తామన్నారు. వివరాల కోసం ఫిజికల్ డైరెక్టర్ కురిమెళ్ల మహేశ్‌ను సంప్రదించాలని తెలిపారు.